## మాధవ రాయుడు పాలెంలో సిమెంట్ రోడ్లు ప్రారంభించిన మంత్రి సుభాష్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 30:** కడియం మండలం మాదవరాయుడుపాలెంలో నిర్మించిన సిమెంట్ రోడ్లను రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరితో కలిసి కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభించారు. గ్రామ ఈబీసీ కళ్యాణ మండపం వద్ద ఎంజిఎన్ ఆర్ఇజిఎస్ నిధులు రూ.30 లక్షలతో నిర్మించిన రెండు సిమెంట్ రోడ్లను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ అన్నందేవుల చంటి ఆద్వర్యంలో మంత్రి, ఎమ్మెల్యేలకు స్వాగతం పలికారు. ఆ గ్రామంలోని సమస్యలను స్థానికులతో ఎమ్మెల్యే చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, మండల టిడిపి అధ్యక్షులు వెలుగుబంటి నాని, డిప్యూటీ ఎంపీడీవో ఎస్.శ్యామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# నేడు యథావిధిగా పీజీఆర్ఎస్ రెవెన్యూ క్లినిక్






- ★ ప్రజలు అర్జీల రూపంలో సమస్యలను తెలియజేయాలి
- ★ 1100 టోల్‌ఫ్రీ, మీకోసం వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదుల నమోదు
- ★ క్యూఆర్ కోడ్ ద్వారా సేవలపై అభిప్రాయం తెలిపే అవకాశం

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ఆగస్టు 30 :** ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో భాగంగా సోమవారం ఆగస్టు 31న పీజీఆర్ఎస్ రెవెన్యూ క్లినిక్‌ను యథావిధిగా నిర్వహించనున్నట్లు పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.రంపచోడవరంలోని స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఇతర జిల్లా అధికారులు జిల్లా స్థాయిలో అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్హత పత్రాలు, అవసరమైన వివరాలతో నేరుగా హాజరై అర్జీలు సమర్పించుకోవాలని సూచించారు.

### 1100 ద్వారా ఫిర్యాదుల నమోదు

పీజీఆర్ఎస్‌కు హాజరు కాలేని ప్రజలు 1100 టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా తమ సమస్యలను తెలియజేయవచ్చని కలెక్టర్ తెలిపారు. అలాగే మీకోసం వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదులను నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే సమర్పించిన అర్జీల పరిస్థితి, పరిష్కార పురోగతిని తెలుసుకునేందుకు కూడా 1100 నంబర్‌ను వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు.


### క్యూఆర్ కోడ్‌తో అభిప్రాయాలు

పీజీఆర్ఎస్ సేవలను మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో అందించేందుకు జిల్లా, మండల స్థాయి కేంద్రాల్లో సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్‌ను అందుబాటులో ఉంచుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. సేవలు పొందిన అనంతరం మొబైల్ ఫోన్ ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ప్రజలు తమ అనుభవం, అభిప్రాయాలను నమోదు చేయాలని కోరారు.పీజీఆర్ఎస్‌లో పరిష్కరించిన ఫిర్యాదులపై ప్రజల నుంచి వచ్చే అసంతృప్తి స్పందనలను జిల్లా స్థాయిలో సమీక్షించాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుదారులతో సంబంధిత అధికారులు నేరుగా మాట్లాడి సమస్య స్వరూపాన్ని పూర్తిగా తెలుసుకుని సంతృప్తికరమైన పరిష్కారం అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి కార్యాలయం, 1100 కాల్ సెంటర్, సూపర్ ఆడిట్ తదితర మార్గాల ద్వారా గుర్తించే అసంతృప్తి ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం లేదా విధి నిర్వహణలో లోపాలు ఉన్నట్లు తేలితే బాధ్యులైన అధికారులపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడంతో పాటు, చేపట్టిన చర్యల నివేదికను (ఏటీఆర్) సమర్పించాలని ఆదేశించారు.అదేవిధంగా 9552300009 వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ ద్వారా కూడా పౌర సేవలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రజలు అందుబాటులో ఉన్న వివిధ మార్గాలను వినియోగించుకుని తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని ఆయన కోరారు.

## పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ లను సద్వినియోగం చేసుకోవాలి



- కలెక్టర్ కీర్తి చేకూరి




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, ఆగస్ట్ 30:**ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)ను ప్రతి సోమవారం జిల్లా, మండల స్థాయిలోని సంబంధిత కార్యాలయాల్లో నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా పీజీఆర్ఎస్ -- రెవెన్యూ క్లినిక్‌లో అర్జీల రూపంలో సమర్పించి పరిష్కారం పొందాలని ఆమె సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే పీజీఆర్ఎస్ -- రెవెన్యూ క్లినిక్‌తో పాటు క్షేత్రస్థాయిలోని తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, గ్రామ, వార్డు సచివాలయ కార్యాలయాల్లో కూడా ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో ఆర్డీవోలు, నియోజక వర్గాల ప్రత్యేక అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు కార్యాలయాలకు నేరుగా వచ్చి అర్జీలు సమర్పించడంతో పాటు మీకోసం వెబ్‌సైట్ ద్వారా కూడా తమ సమస్యలపై ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదులు నమోదు చేయడంతో పాటు, అర్జీల ప్రస్తుత పరిస్థితిని కూడా తెలుసుకోవచ్చని సూచించారు. పీజీఆర్ఎస్ -- మీకోసం ద్వారా సేవలు పొందిన ఫిర్యాదుదారులు ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాలను నేరుగా ప్రభుత్వానికి తెలియజేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి కోరారు. ప్రజల నుంచి అందే ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అదేవిధంగా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 9552300009 నంబర్‌లో 300కు పైగా పౌర సేవలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ కీర్తి తెలిపారు. ప్రజలు అందుబాటులో ఉన్న వివిధ మార్గాలను సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు.

## రాష్ట్రస్థాయి ప్రథమ జట్టుకు అభినందనలు



**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఆగస్టు 30;** గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని వారికి అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరింత ఉన్నత స్థాయికి ఎదగగలరని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు .ఆదివారం బుర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ప్రథమ స్థానం సాధించిన మల్లారం జట్టుకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో వేలేరుపాడు మండలం రామవరం పంచాయతీ పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన వాలీబాల్ జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. యువతలో క్రీడా ప్రతిభను ప్రోత్సహించాలని ఉద్దేశంతో చిరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జట్టు సభ్యులకు రెండు వాలీబాల్ కిట్లు ,జెర్సీలు, బ్యాంకర్లు, 20వేల రూపాయలు నగదు ప్రోహసాకాన్ని ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఎం సంజయ్, వాలీబాల్ జట్టు సభ్యులు మనోజ్ కుమార్, అభిరాం, ఉదయ్ కిరణ్ ,వెంకన్నబాబు, గణేష్, పవన్ రాజు, అరవింద్, రాము తదితరులు పాల్గొన్నారు.

## పెండ్యాల కృష్ణబాబు విగ్రహాల ఆవిష్కరణకు నామా కొండబాబు ఆధ్వర్యంలో తరలి వెళ్లిన నాయకులు



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఆగస్ట్ 30:**మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత పెండ్యాల వెంకట కృష్ణారావు(కృష్ణబాబు) విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. కొవ్వూరు గామన్ బ్రిడ్జి(4వ గోదావరి బ్రిడ్జి) కూడలి వద్ద, అలాగే దొమ్మేరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాలను నాయకులు ఘనంగా ఆవిష్కరించారు.

తాడిపూడి సొసైటీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నామా కొండబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలకు తాడిపూడి గ్రామం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై, నివాళు లర్పించారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# అట్టడుగు వర్గాల అభ్యున్నతికి దొమ్మేటి కృషి

**మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యే గోరంట్ల**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 30:**వెనకబడిన , అట్టడుగు వర్గాల అభ్యున్నతికి స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి చేసిన కృషి చిరస్మరణీయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం మాధవరాయుడి పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని గుబ్బల వారి పాలెంలో నెలకొల్పిన శెట్టిబలిజ పితామహుడు స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహావిష్కరణకు ఆదివారం మంత్రి సుభాష్, ఎమ్మెల్యే గోరంట్ల, శాసనమండలి మాజీ చైర్మన్ రెడ్డి సుబ్రమణ్యం, తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. రిజర్వేషన్ల శాతం పెంచుతున్నారని చట్టసభల్లో బీసీలకు మరిన్ని స్థానాలు పెరుగుతాయని వెల్లడించారు. రాష్ట్రంలో మహిళలకు పెద్ద ఎత్తున కుట్టు మిషన్లు పంపిణీ ఉంటుందన్నారు. అవసరమైన రూ.100 కోట్ల నిధులను మంజూరు చేయాలని మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లామని వెల్లడించారు. ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ శెట్టిబలిజల సంక్షేమానికి తన జీవితాన్ని అర్పించిన మహనీయుడు వెంకటరెడ్డి విగ్రహాన్ని తన నియోజకవర్గంలో నెలకొల్పడం హర్షణీయమన్నారు. బీసీ నాయకులు చెల్లుబోయిన శ్రీనివాస్ పర్యవేక్షణలో విగ్రహావిష్కరణలో మాజీ కార్పొరేటర్ పాలిక శ్రీను విగ్రహ దాతగా నిలిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్, కోనసీమ జిల్లా పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి, ఎం.పీ.పీ వెలుగుబంటి సత్య ప్రసాద్, సర్పంచ్ అన్నందేవుల చంటి, బీసీ నాయకులు పితాని శివరామకృష్ణ, సానబోయిన వినోద్, గుత్తుల గోవిందు, కొప్పిశెట్టి నాగేశ్వరరావు, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



